ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 11.03.2026 సమయం. 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లో పర్యటించి అనేక అభివృద్ధి ప్రాజెక్టులకు శంఖుస్తాపనాలు, ప్రారంభోత్సవాలు చేస్తారు.
2. సౌర విద్యుత్ ఆధారంగా జరిపే సాగునీటి సరఫరా దేశంలో వ్యవసాయ ఇంధన రంగాలను సమూలంగా మార్చే సామర్థ్యాన్ని కలిగి ఉందని నూతన పునరుత్పాదక ఇంధన శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి చెప్పారు.
3. పశ్చిమ ఆసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలకు సంబంధించి తాజా పరిణామాలపై విదేశీ వ్యవహారాల మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ వివిధ దేశాల విదేశాంగ మంత్రులతో చర్చించారు.
4. విమాన సేవలను సురక్షితంగా పునరుద్ధరించేందుక మస్కట్ ను మార్గమధ్య ప్రత్యామ్నాయ ఎయిర్పోర్టు గా వినియోగించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

**PM- KERALAM TN VISIT:**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లో పర్యటించనున్నారు. కేరళ పర్యటనలో భాగంగా, ఈ మధ్యాహ్నం ఎర్నాకుళంలో సుమారు 10 వేల 800 కోట్ల రూపాయల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధాని ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తారు. ఈ కార్యక్రమంలో ఆయన బహిరంగ సభను ఉద్దేశించి ప్రసంగిస్తారు. అనంతరం తమిళనాడులో, తిరుచిరాపల్లిలో సుమారు 5 వేల 650 కోట్ల రూపాయల విలువైన ప్రాజెక్టులను ప్రధాన మంత్రి ప్రారంభించనున్నారు. పెట్రోలియం, ఖనిజ యువు మౌలిక సదుపాయాలు, గ్రామీణ అనుసంధానం హైవే అభివృద్ధి వంటి కీలక రంగాలకు సంబంధించి ఈ ప్రాజెక్టులు ఉన్నాయి. ఈ సందర్భంగా ప్రధానస మంత్రి ఐదు కొత్త రైలు సర్వీసులను జెండా ఊపి ప్రారంభించడంతో పాటు బహిరంగ సభలో ప్రసంగిస్తారు. ఈ రైలు సర్వీసులలో రెండు అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్‌లు, రెండు ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఒక ప్యాసింజర్ రైలు ఉన్నాయి. నాగర్‌కోయిల్-చర్లపల్లి అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ దక్షిణ తమిళనాడు, తెలంగాణ మధ్య అనుసంధానాన్ని మెరుగుపరుస్తుంది, అలాగే తమిళనాడు ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాలకు సేవలు అందిస్తుంది. పోదనూర్-ధన్‌బాద్ అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ దక్షిణ భారతదేశాన్ని తూర్పు భారతదేశంలోని ఖనిజ పారిశ్రామిక ప్రాంతాలతో అనుసంధానిస్తూ రైలు మార్గాలను బలోపేతం చేస్తుంది. వీటితో పాటు

రామేశ్వరం-మంగళూరు ఎక్స్‌ప్రెస్, తిరునెల్వేలి-మంగళూరు ఎక్స్‌ప్రెస్ మయిలాడుతురై-తిరువారూర్-కారైక్కుడి ప్యాసింజర్ రైలు సర్వీసులు కూడా ప్రారంభం కానున్నాయి. ఈ రైలు సర్వీసులు ఆ ప్రాంతంలో రైలు అనుసంధానాన్ని పెంపొందించడమే కాకుండా ప్రాంతీయ ఆర్థిక వృద్ధికి తోడ్పడతాయి.

**NSD**

**FUR. REV EVE. LS-RESOLUTION:**

లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను పదవి నుంచి తొలగించాలని కోరుతూ దాఖలైన తీర్మానంపై సభలో నిన్న చర్చ ప్రారంభమైంది. కాంగ్రెస్ ఎంపీ డాక్టర్ మహమ్మద్ జావేద్ ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో పాటు ఇతర ప్రతిపక్ష నాయకులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేయకుండా స్పీకర్ ఓం బిర్లా అడ్డుకున్నారని, ప్రతిపక్ష మహిళా ఎంపీలపై అనవసర ఆరోపణలు చేశారని ఆయన ఆరోపించారు. సభలోని అన్ని వర్గాల విశ్వాసాన్ని పొందేందుకు అవసరమైన నిష్పాక్షికతను పాటించడంలో బిర్లా విఫలమయ్యారని కూడా జావేద్ ఆరోపించారు. ఈ చర్చలో పాల్గొన్న పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ప్రతిపక్షాల ఆరోపణలను తోసిపుచ్చారు. స్పీకర్ ఓం బిర్లా సభా కార్యకలాపాలను నిష్పాక్షికంగా నిర్వహించారని ఆయన పేర్కొన్నారు.

**BYTE జావేద్**

గత నెలలో జరిగిన బడ్జెట్ సమావేశాల తొలి దశలో, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తాను ఈ సభలో మాట్లాడటానికి ఎవరి అనుమతి అవసరం లేదని అన్నారని రిజిజు గుర్తు చేశారు. అయితే, సభ్యులందరూ సమానమేనని, సభలో మాట్లాడాలంటే ప్రతి ఒక్కరికీ స్పీకర్ అనుమతి అవసరమని ఆయన స్పష్టం చేశారు. భారతీయ జనతా పార్టీకి చెందిన ఏ ఒక్క సభ్యుడు కూడా ఎప్పుడూ కాగితాలు చింపి స్పీకర్‌పైకి విసరలేదని, సభకు అవమానం కలిగించే పనులు చేయలేదని ఆయన అన్నారు.

**BYTE రిజీజు**

అంతకుముందు కాంగ్రెస్‌కు చెందిన గౌరవ్ గొగోయ్ చర్చను ప్రారంభించగా సమాజ్‌వాదీ పార్టీకి చెందిన రాజీవ్ రాయ్, టీడీపీ ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ అలియాస్ లలన్ సింగ్, తృణమూల్ కాంగ్రెస్ ఎంపి మవహువా moitra కూడా చర్చలో పాల్గొన్నారు.

**NSD**

**LPG**

దేశంలో గృహ వినియోగదారులకు ఎటువంటి ఇంధన కొరత లేదని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని

ప్రభుత్వం హామీ ఇచ్చింది. దేశీయ వినియోగదారులకు తక్కువ ధరకే నిరంతర ఇంధన సరఫరాను అందించేందుకు తాము కట్టుబడి ఉన్నామని ప్రభుత్వం స్పష్టం చేసింది. భారతదేశ ఇంధన దిగుమతులు వివిధ వనరులు మార్గాల ద్వారా నిరంతరాయంగా కొనసాగుతున్నాయని పెట్రోలియం ఖనిజ వాయువు శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి ఒక సోషల్ మీడియా పోస్ట్‌లో చెప్పారు. ఇదే సమయంలో, చమురు కంపెనీలు దేశంలో ఎల్‌పీజీ (LPG) ఉత్పత్తిని కూడా పెంచాయి.

**NSD**

**CABINET:**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన నిన్న జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశం జల్ జీవన్ మిషన్ గడువును డిసెంబర్ 2028 వరకు పొడిగిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. న్యూఢిల్లీలో మీడియాకు వివరాలు వెల్లడిస్తూ కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్... ఈ మిషన్‌ను కేవలం మౌలిక సదుపాయాల కల్పన నుండి సేవా డెలివరీ దిశగా పునర్వ్యవస్థీకరిస్తున్నామని చెప్పారు. ఈ పథకం మొత్తం వ్యయాన్ని 8.69 లక్షల కోట్ల రూపాయలకు పెంచగా, అందులో కేంద్రం వాటాగా 3 లక్షల 59 వేల కోట్ల రూపాయలు లక్షల కోట్లు కేటాయించారు. దీనితో పాటు "సుజలం భారత్" అనే డిజిటల్ ఫ్రేమ్‌వర్క్‌ను తీసుకువచ్చి, ప్రతి గ్రామానికి ఒక ప్రత్యేక ఐడి కేటాయించడం ద్వారా నీటి సరఫరాను డిజిటల్‌గా పర్యవేక్షించనున్నారు. మరో ప్రధాన నిర్ణయంలో భాగంగా తమిళనాడులోని చారిత్రాత్మక మదురై విమానాశ్రయానికి అంతర్జాతీయ హోదా కల్పించడానికి మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

**BYTE అశ్విని వైష్ణవ్**

**NSD**

**MORN. JOSHI- SOLAR IRIGATION:**

గత దశాబ్ద కాలంలో దేశంలో శిలాజ రహిత వనరుల ద్వారా లభించే విద్యుత్ సామర్థ్యం గణనీయంగా పెరిగిందని, ఇది 81 గిగావాట్ల నుండి దాదాపు 275 గిగావాట్లకు చేరుకుందని నూతన పునరుత్పాదక ఇంధన శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి తెలిపారు. నిన్న న్యూఢిల్లీలో జరిగిన 4వ జాతీయ ఆగ్రో-ఆర్‌ఈ (Agro-RE) సమ్మిట్‌లో ఆయన ప్రసంగిస్తూ, సౌర విద్యుత్ ఆధారిత సాగు నీటి సరఫరా దేశ వ్యవసాయ ఇంధన రంగాలను సమూలంగా మార్చే సామర్థ్యాన్ని కలిగి ఉందని పేర్కొన్నారు. ఈ సాంకేతికత రైతులకు నీటి పారుదల సౌకర్యాన్ని కల్పించడమే కాకుండా, దేశ పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని పెంచుతూ స్థిరమైన వ్యవసాయానికి మద్దతు ఇస్తుందని ఆయన అన్నారు. పీఎం-కుసుమ్ (PM-KUSUM) పథకం కింద దేశవ్యాప్తంగా 10 లక్షలకు పైగా స్వతంత్ర సౌర వ్యవసాయ పంపు సెట్లను ఏర్పాటు చేశామని, అలాగే 13 లక్షలకు పైగా గ్రిడ్-అనుసంధిత పంపులను సోలరైజ్ చేసినట్లు వెల్లడించారు.

**NSD**

**REV. JAISHANKAR TALKS TO FMs:**

పశ్చిమ ఆసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలకు సంబంధించి తాజా పరిణామాలపై విదేశీ వ్యవహారాల మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ నిన్న సాయంత్రం ఇరాన్ విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరాగ్చీతో సుదీర్ఘంగా చర్చించారు. గత నెలలో ఇరాన్ అమెరికా-ఇజ్రాయెల్ ఉమ్మడి దళాల మధ్య ఘర్షణ ప్రారంభమైనప్పటి నుండి వీరిద్దరి మధ్య ఇది మూడవ టెలిఫోనిక్ సంభాషణ. దీనితో పాటు, డాక్టర్ జైశంకర్ జర్మనీ విదేశాంగ మంత్రి Yohan వాడెఫుల్ దక్షిణ కొరియా విదేశాంగ మంత్రి చో హ్యూన్‌లతో కూడా మాట్లాడి పశ్చిమ ఆసియాలోని ప్రస్తుత పరిస్థితులపై చర్చించారు.

**NSD**

**MORN. MoCA- STATEMENT:**

పశ్చిమ ఆసియా ప్రాంతంలోని తాజా పరిణామాలను, ఆ ప్రాంతంలో దేశాల మధ్య విమాన ప్రయాణాలపై వాటి ప్రభావాన్ని తాము నిశితంగా గమనిస్తున్నట్లు పౌర విమానయాన మంత్రిత్వ శాఖ తెలిపింది. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విమానయాన సంస్థలు తగిన ఏర్పాట్లు చేస్తున్నాయని, ప్రయాణీకుల భద్రత, సేవల కొనసాగింపునకే ప్రాధాన్యత ఇస్తున్నట్లు మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది. అదనపు అర్రైవల్ డిపార్చర్ స్లాట్‌లను సులభతరం చేయడానికి, అలాగే మస్కట్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రత్యామ్నాయ విమానాశ్రయంగా ఉపయోగించడానికి అనుమతించేలా డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (DGCA) సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటోంది.

**NSD**

**FIH**

హైదరాబాద్‌లో జరుగుతున్న 2026 ఎఫ్‌ఐహెచ్ (FIH) మహిళల హాకీ ప్రపంచ కప్ క్వాలిఫైయర్స్‌లో భాగంగా, ఈరోజు పూల్-బి చివరి మ్యాచ్‌లో భారత్ జట్టు వేల్స్‌తో తలపడనుంది. ఈ మ్యాచ్ ఈరోజు రాత్రి 7:30 గంటలకు ప్రారంభమవుతుంది.

**NSD**

**TRIPTI:NT** **MP-I** **11.03.2026**

**PM- KERALAM TN VISIT**

Prime Minister Narendra Modi will be visiting Keralam and Tamil Nadu today. In Keralam, the Prime Minister will inaugurate, and lay the foundation stone of multiple developmental projects worth around 10 thousand 800 crore rupees at Ernakulum this afternoon. Prime Minister Modi will also address a gathering during the programme. In Tamil Nadu, the Prime Minister will launch projects worth about 5 thousand 650 crore rupees in Tiruchirappalli. The projects cover key sectors like petroleum and natural gas infrastructure, rural connectivity and highway development. The Prime Minister will also

flag off five new train services and
address a gathering on the occasion. More from our correspondent:

**(V/C-ANAND KUMAR)**

***The train services which will be introduced include two Amrit Bharat Express , two Express trains and a passenger train service.The Nagercoil-Charlapalli Amrit Bharat Express will improve connectivity between southern Tamil Nadu and Telangana while serving several districts across Tamil Nadu and Andhra Pradesh. The Podanur-Dhanbad Amrit Bharat Express will strengthen rail links between southern India and the mineral and industrial belt of eastern India. The other three train services which will be introduced are Rameswaram-Mangaluru Express, Tirunelveli-Mangaluru Express and Mayiladuthurai-Thiruvarur- Karaikkudi passenger train. These train services will not only enhance rail connectivity in the region but also support regional economic growth. Anand Kumar for Akashvani News, Coimbatore.***

**<><><>ANAND/MAIL/CB/0435**

**CABINET**

The Union Cabinet chaired by Prime Minister Narendra Modi has approved extension of Jal Jeevan Mission up to December 2028 with an enhanced outlay of nearly 8.70 lakh crore rupees. Briefing media in New Delhi, Information and Broadcasting Minister Ashwini Vaishnaw said, the Cabinet has approved Jal Shakti Ministry's proposal to restructure and reorient the implementation of the Jal Jeevan Mission from infrastructure creation to a service delivery.

**[S/B-ASHWINI VAISHANW-JJM-SI- 37 SECS]**

The Cabinet has approved changes to guidelines on investments from countries sharing a land border with India, to attract greater foreign investment from global funds into startups and deep-tech sectors, Mr Vaishnaw said, Cabinet has also given nod to proposal for declaration of Madurai Airport in Tamil Nadu as an International Airport.

**<><><>**

The Government has assured that there is no energy shortage for domestic consumers in the country and there is no reason to panic. The government said, it is committed to ensure uninterrupted supply of affordable energy to domestic consumers of the country. In a social media post, Petroleum and Natural Gas Minister Hardeep Singh Puri highlighted that India's energy imports are continuing to flow in from different sources and routes. Meanwhile, Oil Companies have enhanced LPG production in the country.

**<><><>**

External Affairs Minister Dr S Jaishankar held a detailed conversation last evening with Iran's Foreign Minister Syed Abbas Araghchi on the latest developments regarding the ongoing conflict in West Asia. In a social media post, Dr Jaishankar said they agreed to remain in touch. This was their third telephonic conversation since the start of the

conflict between Iran and US-Israel joint forces last month. Dr Jaishankar also spoke to his German counterpart Johann Wadephul and South Korean Foreign Minister Cho Hyun and discussed the situation in West Asia. Mr Cho Hyun said on social media that they discussed the situation in West Asia, which is having a major impact on global security and the economy and agreed to maintain close communication on measures to ensure the safety of Indian and South Korean nationals as the situation develops.

**TRIPTI MP-I 11.03.2026**
**MORN. JOSHI- SOLAR IRIGATION**

Minister for New and Renewable Energy Pralhad Joshi has said the country's installed electricity capacity from non-fossil sources has grown significantly over the past decade, rising from 81 gigawatts to nearly 275 gigawatts. Addressing the 4th National Agro-RE Summit in New Delhi yesterday, Mr Joshi said solar irrigation has the potential to transform India's agriculture and energy sectors. He said the technology can support sustainable farming by providing reliable daytime irrigation for farmers, while also boosting the country's renewable energy capacity.

**(Byte- Pralhad Joshi in GNR MAIL)**

Highlighting government schemes aimed at expanding solar energy in the agriculture and household sectors, Mr Joshi said, under the PM-KUSUM scheme, more than 10 lakh standalone solar agricultural pumps have been installed, while over 13 lakh grid-connected pumps have been solarised across the country. He said, under the PM Surya Ghar: Muft Bijli Yojana, over 31 lakh households have benefited from rooftop solar installations. The Minister added that government is preparing PM-KUSUM 2.0, which will include a 10 gigawatt Agri-PV component to promote the installation of solar panels alongside crops. Mr Joshi said, according to a report by Council on Energy, Environment and Water, India could surpass the energy demand of other developed countries by 2040.

**<><> CB/SHIVANG/AMAN/0539**

**TRIPTI:NT MP-I 11.03.2026**
**MORN. MoCA- STATEMENT**

The Ministry of Civil Aviation has said, it is closely monitoring the developments in the West Asia region and their possible implication for air travel between India and the region. In a statement, the Ministry said, airlines are making appropriate operational arrangements in response to the evolving situation, with passenger safety and continuity of services remaining the primary priorities. It noted that, according to operational data for Monday, 45 inbound flights operated by Indian carriers arrived in India from West Asia, carrying over 7,400 passengers.

The Ministry added that the Directorate General of Civil Aviation (DGCA) is coordinating with relevant authorities to facilitate additional arrival and departure slots and to permit the use of Muscat International Airport as an en-route alternate airport. This arrangement will apply to flights to and from destinations including Dubai, Abu

Dhabi, Sharjah, Ras Al Khaimah, Al Ain, Fujairah, Jeddah, and Medina. The Ministry further said that the operational plans of airlines indicate that Air India and Air India Express will operate flights to Riyadh starting tomorrow, while IndiGo will commence Mumbai-Riyadh-Mumbai services. It added that SpiceJet, has been facilitated to obtain alternate airport approvals to ensure continued operational safety and flexibility in the region. While another carrier, Akasa Air has been advised to align its planned commencement of Mumbai-Riyadh-Mumbai services, scheduled to begin tomorrow.

The Ministry has advised passengers to remain in contact with their respective airlines for the latest updates.

**<><><> VISHNU/MAIL/CB/0523**

**HOCKEY WORLD CUP**

In the FIH Women's Hockey World Cup 2026 Qualifiers, India will take on Wales in their final Pool B match in Hyderabad today. The match will begin at 7:30 this evening.